క్లుప్తంగా

నేడు గడప గడపకు మన ప్రభుత్వం

కనిగిరి రూరల్: సీఎస్‌పురం మండలంలోని అంబవరం కొత్తపల్లి సచివాలయ పరిధిలోని గ్రామాల్లో ఈ నెల 19న సోమవారం సాయంత్రం 5 గంటలకు జరిగే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే, టీటీడీ పాలక మండలి సభ్యుడు బుర్రా మధుసూదన్ యాదవ్ పాల్గొంటారని ఎమ్మెల్యే కార్యాలయ ప్రతినిధి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే 20వ తేది కూడా మంగళవారం సాయంత్రం 4 గంటలకు అదే సచివాయ పరిధిలోని గ్రామాల్లో జరుగుతుందన్నారు. ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హాజరు కావాలని కోరారు.

నేడు పాలేటిపాడులో...

జరుగుమల్లి(సింగరాయకొండ): జరుగుమల్లి మండలం పాలేటిపాడులో సోమవారం ఉదయం 7 గంటలకు వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మండల పార్టీ నేతలు తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు పాల్గొనాలని కోరారు.

నేడు జగనన్నకు చెబుదాం స్పందన

లింగసముద్రం: స్థానిక రెవెన్యూ కార్యాలయంలో సోమవారం జగనన్నకు చెబుదాం స్పందన నిర్వహించనున్నట్లు తహసీల్దార్ టి.ప్రసాద్ తెలిపారు. స్పందనకు మండలస్థాయి అధికారులుహాజరుకావాలన్నారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1:30 గంటల వరకు స్పందన నిర్వహిస్తామని, సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

భూ పరీక్షలు చేయించుకోవాలి


భూపరీక్షలు చేస్తున్న అధికారులు

పీసీపల్లి: రైతులు తమ పొలాలను భూ పరీక్షలు చేయించాలని ఏఓ వెంకటస్వామి అన్నారు. మండల పరిధిలోని చినవరిమడుగు, లక్ష్మక్కపల్లి పంచాయతీల్లోని ఆర్‌బీకే పరిధిలోని రైతులకు మట్టిపరీక్షలపై అవగాహన కల్పించి ఉచిత మట్టిపరీక్షలు చేయించి సాయిల్ హెల్త్ కార్డులను అందించారు. మండలంలోని 289 మట్టి నమూనా సేకరణ సంబంధిత రైతు భరోసా కేంద్రాల్లో జరుగుతుందన్నారు.

వైఎస్సార్ బీమా నగదు అందజేత


బీమా నగదు అందజేస్తున్న కౌన్సిలర్

కనిగిరి రూరల్: పేదలకు వైఎస్సార్ బీమా వరమని కౌన్సిలర్ రామనబోయిన ప్రశాంతి శ్రీనివాసులు అన్నారు. స్థానిక ఒకటో వార్డులో పానుగంటి కోటేశ్వరరావు అనారోగ్యంతో మృతి చెందగా, అతని కుటుంబసభ్యులకు బీమా నగదు ఆదివారం అందచేశారు. సచివాలయ వెల్ఫేర్ అధికారి రామాంజనేయులు, కన్వీనర్ ఎస్కే జానీబాష, స్థానిక నాయకులు, వలంటీర్లు పాల్గొన్నారు.

హిందూ సంస్కృతి పరిరక్షణకు పాటుపడాలి


మాట్లాడుతున్న హరిప్రసాద్

కందుకూరు: హిందూ సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించేందుకు ప్రతి హిందువు కృషి చేయాలని సమరసత సేవా ఫౌండేషన్ ప్రతినిధి హరిప్రసాద్ సూచించారు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక పెద్దబజార్‌లో మహిళలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. హిందువుల్లో చైతన్యం కోసం కృషి చేస్తున్నామని, దేవాలయాలు కేంద్రంగా కార్యక్రమాలు నిర్వహించి ధర్మ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. హిందువులు ప్రాచీన సంస్కృతి, సాంప్రదాయాలకు దూరం కాకుండా ఆచార వ్యవహార పద్ధతులు పాటించాలన్నారు. సమరసత ఫౌండేషన్ జిల్లా సహా కన్వీనర్ వెంకట్, ధర్మ ప్రచారక్ వెంకటేశ్వర్లు, కందుకూరు డివిజన్ ధర్మ ప్రచారక్ నూతలపాటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

టిప్పర్‌ను ఢీకొన్న టెంపో

గుడ్లూరు: ముందు పోతున్న టిప్పర్‌ను వెనుక నుంచి టెంపో ఢీకొనడంతో పలువురికి గాయాలయ్యాయి. ఈ సంఘటన జాతీయరహదారిపై మోచెర్ల వద్ద ఆదివారం జరిగింది. వివరాల ప్రకారం చీమకుర్తి నుంచి గ్రానైట్ రాళ్లతో వెళుతున్న ట్రిప్పర్ మోచెర్ల వద్దకు వచ్చేసరికి ట్రిప్పర్ డ్రైవర్ బ్రేక్ వేయడంతో నెల్లూరుకు చెందిన మాధవ ఈవెంట్స్ వారు పొదిలి నుంచి నెల్లూరు వెళ్తూ లారీని వెనుక నుంచి ఢీకొట్టింది. ప్రమాదంలో పలువురికి గాయాలయ్యాయి. డ్రైవర్ అప్రమత్తంతో ప్రమాదం తప్పింది.

సర్కారు బడికి సై


కనిగిరి జెడ్పీ బాలికోన్నత పాఠశాలలో క్యూ కట్టిన విద్యార్థులు


విద్యా కానుక కిట్లతో విద్యార్థులు

- ప్రభుత్వ పాఠశాలలకు క్యూ కడుతున్న విద్యార్థులు
- నాణ్యమైన విద్య, అత్యాధునిక వసతులు, విప్లవాత్మకమైన విద్యా పథకాలు
- నియోజకవర్గంలో ఇప్పటికే సుమారు 2,200 కొత్త అడ్మిషన్లు
- రూ.7 కోట్లతో జగనన్న విద్యాకానుక కిట్లు అందచేత

కనిగిరి రూరల్:

ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా సౌకర్యాలు కల్పన, నాణ్యమైన విద్య, విప్లవాత్మకమైన పథకాలతో విద్యాభివద్ధికి ప్రభుత్వం విశేష కృషి చేస్తోంది. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం పేదవర్గాల్లో విద్యాభివృద్ధికి రూ.కోట్లు ఖర్చు చేస్తోంది. అలాగే అనేక సర్కారు బడుల్లోని విద్యార్థులు ఉన్నత స్థాయి ర్యాంకులు సాధిస్తూ మేటి విద్యార్థులుగా నిలుస్తున్నారు. దీంతో చాలా మంది తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేట్ పాఠశాలలకు నో చెబుతూ సర్కారు బడుల్లో చేర్పిస్తున్నారు.

సర్కారు బడుల్లో విప్లవాత్మక మార్పులు

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేద వర్గాల్లో విద్యాభివృద్ధికి అమలు చేస్తున్న విప్లవాత్మకమైన పథకాలు మంచి ఫలితాలు ఇస్తున్నాయి. పిల్లల చదువుల కోసం తల్లిదండ్రులకు ఎటువంటి ఇబ్బంది ఉండకూడదని, ఏ ఒక్క విద్యార్థి పేదరికంతో విద్యకు దూరం కాకూడదని భావించిన సీఎం వైఎస్ జగన్ అనేక బృహత్తర పథకాలను రూపుదాల్చారు. అమ్మ ఒడి, జగనన్న గోరుముద్ద, వసతి దీవెన, ఫీజు రీయింబర్స్‌మెంట్, విదేశీ విద్య, జగనన్న విద్యా కానుక, నాడు నేడు ఇలా అనేక పథకాలను అమలు చేస్తోంది.

నాడు–నేడు పథకంలో కోట్ల రూపాయలు వెచ్చించి, అత్యధునిక సౌకర్యాలు కల్పిస్తూ.. విశాలమైన నూతన తరగతి గదులు, మౌలిక వసతులు, ఫర్నిచర్స్, మరుగుదొడ్ల నిర్మాణం, చేపట్టారు. ఫాన్లు, లైట్లు, ఆర్ఓ సిస్టమ్ ద్వార తాను నీటి సౌకర్యాలను అనేక చోట్ల కల్పించారు.

ప్రభుత్వ పాఠశాలలకు క్యూ..

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు చేరేందుకు విద్యార్థులు క్యూ కడుతున్నారు. నియోజకవర్గంలో సుమారు 2,200 మంది వరకు ఇప్పటికే న్యూ అడ్మిషన్లు జరగ్గా వాటిలో ఒక్క కనిగిరి మండలంలోనే 500 మంది వరకు ఉన్నట్లు విద్యాశాఖ అధికారి తెలిపారు. వారిలో 6 తరగతి విద్యార్థులు సుమారు 330 మంది వరకు ఉంటారని వెల్లడించారు. పట్టణంలోని జెడ్పీ బాలికోన్నత పాఠశాలలో ఈ ఏడాది ఇప్పటికి 6వ తరగతిలో 75 మంది కొత్త అడ్మిషన్లు రాగా, 9వ తరగతికి 10 మంది, 8వ తరగతికి 5 మంది, 7వ తరగతికి 5 మంది న్యూ అడ్మిషన్సు వచ్చాయి. దీంతో ఆ పాఠశాలలో 6–10 తరగతుల్లో ప్రసుత్తం విద్యార్థుల సంఖ్య 572కు చేరింది. నెలాఖరు వరకు అవకాశం ఉండటంతో ఇంకా సంఖ్య పెరిగే అవకాశం ఉంది.

కోట్లు వెచ్చించి విద్యా కానుక కిట్లు

నియోజకవర్గంలోని ఆరు మండలాల్లోని 458 పాఠశాలల్లో 29,737 మంది విద్యార్థులకు రూ.7.13 కోట్ల విలువైన జగనన్న విద్యా కానుక కిట్లను అందజేసినట్లు అధికారులు చెబుతున్నారు.

విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరుగుతుంది



ప్రభుత్వం పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు, విప్లవాత్మకమైన పథకాలు అమలు జరుగుతున్నాయి. దీంతో ప్రభుత్వ పాఠశాలల్లో చేరేందుకు విద్యార్థులు భారీగా వస్తున్నాయి. ఒక్క కనిగిరి మండంలోని ఇప్పటికి సుమారు 500 మంది చేరారు. ఈ నెలాఖరు వరకు న్యూ అడ్మిషన్లు జరుగుతాయి. పిల్లలకు ఇచ్చే పౌష్టికాహారంలో భాగంగా ఈ ఏడాది రాగి జావను అందచేస్తున్నాం.

– జె.ప్రసాద్‌రావు, ఎంఈఓ

ప్రైవేట్ పాఠశాల నుంచి ప్రభుత్వ పాఠశాలలో చేరా



ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజులు భారీగా పెంచుతున్నారు. ప్రభుత్వ పాఠశాలలు పూర్తిగా మారిపోయాయి. నాణ్యమైన విద్యతో పాటు మౌలిక వసులు బాగున్నాయి. అందుకే ప్రైవేట్ పాఠశాల నుంచి ప్రభుత్వ పాఠశాలలో చేరా.

– ఎం సాయి కుమార్

వసతులు బాగున్నాయి



ప్రభుత్వ పాఠశాలల్లో వసతులు, సౌకర్యాలు బాగున్నాయి. అందుకే ప్రైవేట్ పాఠశాలను వదిలి ప్రభుత్వ పాఠశాలలో చేరా. నాడు. నేడుతో పాఠశాలల్లో అన్ని మౌలిక వసతులు కల్పించారు. విద్యా కానుకకిట్లలో పాఠ్య పుస్తకాలు ఉచితం గా అందచేస్తున్నారు.

– ఎస్కే ఆయిషా,
జెడ్పీ బాలికోన్నత పాఠశాల

జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో సత్తా

పామూరు: జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాల్లో పామూరు విద్యార్థులు సత్తాచాటారు. కనిగిరి రోడ్డుకు చెందిన మచ్చా వెంకట సాయిలక్ష్మి 2422వ ర్యాంకు, ఎన్‌జీఓ కాలనీకి చెందిన మున్నెల్లి రాఘవేంద్రరెడ్డి 4024వ ర్యాంకు సాధించారు.

సివిల్స్ నాలక్ష్యం



ఐఐటీ చెన్నై లేదా ముంబైలో మెకానికల్ ఇంజినీరింగ్ పూర్తిచేసి ఆతరువాత సివిల్స్ కావాలనేదే నా లక్ష్యం. ప్రణాళికా ప్రకారం చదవడం, ఉపాధ్యాయులైన అమ్మనాన్నల సలహాలు సూచనలతో ప్రణాళికాబద్ధంగా చదవడంవల్లే నాకు ర్యాంకు కల సాకారమైంది. సాయిలక్ష్మి జేఈఈ మెయిన్స్‌లో 99.16 పర్సంటైల్‌తో ఆల్‌ఇండియాల్లో 2177 ర్యాంకు, ఏపీ ఎంసెట్‌లో 1600 ర్యాంకు సాధించింది. తల్లి నిర్మల, తండ్రి ప్రసాద్ ఇద్దరూ ప్రభుత్వ ఉపాధ్యాయులు.

– మచ్చా వెంకట సాయిలక్ష్మి, పామూరు

ఐఈఎస్ నాలక్ష్యం



ఐఐటీ కొచ్చి లేదా ముంబైలో ఈసీఈ బీటెక్ పూర్తిచేసి ఆతరువాత ఐఈఎస్ (ఇండియన్ ఇంజినీరింగ్ సర్వీస్) చేయాలనేది నాలక్ష్యం. ఉపాధ్యాయుల సహకారం, వారి సలహాలు, సూచనలు పాటించి లక్ష్యసాధనదిశగా విద్యనభ్యసించడంతోనే అడ్వాన్స్‌డ్‌లో ర్యాంకు కల సాకారమైంది. రాఘవేంద్రరెడ్డి జేఈఈ మెయిన్స్‌లో 99.89 పర్సంటైల్‌తో 1369 ర్యాంకు, ఏపీ ఎంసెట్‌లో 650వ ర్యాంకు సాధించాడు. రాఘవేంద్ర తల్లిదండ్రులు తిరుపతిరెడ్డి, తల్లి సంజీవరాణి ఇరువురు ప్రభుత్వ ఉపాధ్యాయులు.

– మున్నెల్లి రాఘవేంద్రరెడ్డి, పామూరు

అంకమ్మతల్లి ఆలయానికి భారీగా విరాళాలు


విరాళం అందజేస్తున్న కేఎంవీ కంపెనీ ప్రతినిధి

కందుకూరు: అంకమ్మతల్లి ఆలయ పునఃనిర్మాణానికి భక్తుల నుంచి భారీ విరాళాలు అందుతున్నాయి. హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ కంపెనీ కేఎంవీ ప్రాజెక్టు లిమిటెడ్ ప్రాజెక్టు తరుపున కంపెనీ అధినేత కనకమేడల మల్లికార్జున వరప్రసాద్, భానుమతి దంపతుల తరుపున కంపెనీ వైస్ చైర్మన్ దుర్గారావు రూ. 5,00,000 చెక్కును ఎమ్మెల్యే సమక్షంలో ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. పట్టణంలోని వీపీజీ జ్యూయలర్స్ కుటుంబ సభ్యులు వేముల సుకుమార్, విజయలక్ష్మి దంపతులు, తిరుమలరావు, పావని దంపతులు, వారి సంతానం పార్దుగుప్తా, శ్రావణిల తరుపున 2 గ్రాముల బంగారంతో పాటు, రూ 1,00,016 నగదు రూపంలో విరాళం అందజేశారు. హైదరాబాద్‌కు చెందిన కాళిదాసు మెహర్‌బాబా, మాధవి దంపతులు రూ 50,116లు, వెంకట రోహిణీ శివకుమార్, మైత్రేయ దంపతులు రూ. 50,116లు విరాళాలు అందజేశారు. ఇప్పటి వరకు భక్తుల నుంచి రూ 2.94కోట్ల విరాళాలు అందాయని, విరాళాలు ఇచ్చిన ప్రతి ఒక్కరికి పేరు పేరున కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు చెప్పారు.

అపూర్వం.. ఆరు దశాబ్దాల స్నేహం!


ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

టంగుటూరు: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1966 నుంచి 1969 వరకు విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం వేడుకగా సాగింది. ఆరు దశాబ్దాల తర్వాత 120 మంది బాల్యమిత్రులు టంగుటూరులోని ఓ ఫంక్షన్ హాల్లో కలుసుకుని చిన్ననాటి సంగతులను గుర్తుచేసుకున్నారు. ఒకరినొకరు ఆప్యాయంగా పలుకరించుకుని యోగక్షేమాలు తెలుసుకున్నారు. మరణించిన మిత్రులకు సంతాపం తెలిపారు.ఇంటర్మీడియెట్ బైపీసీ గ్రూపులో జిల్లా ప్రథమ స్థానం సాధించిన స్థానిక ప్రభుత్వ కళాశాల విద్యార్థిని సంద్రపాటి స్పందనను అభినందించారు. ఆమె ఉన్నత చదువు కయ్యే ఖర్చును తాము భరిస్తామని పూర్వ విద్యార్థులు హామీ ఇచ్చారు.

నేడు వలంటీర్లకు ఇంటర్వ్యూలు

గుడ్లూరు: మండలంలో 8 గ్రామాల్లో ఖాళీగా ఉన్న గ్రామ వలంటీర్ల పోస్టులకు స్థానిక మండలపరిషత్ కార్యాలయంలో సోమ, మంగళవారాల్లో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ చంద్రసేన్ ఆదివారం తెలిపారు. మండలంలో చెమిడిదపాడు, దారకానిపాడు, ఏలూరుపాడు, గుండ్లపాలెం, మోచెర్ల, పరకండపాడు, మొగుళ్లూరు, చేవూరు గ్రామాల్లో ఖాళీగా ఉన్న పోస్టులకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న వారు ఇంటర్వ్యూలకు హాజరు కావాలన్నారు.

టీడీపీవి అసత్య ఆరోపణలు

ఉలవపాడు: గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో బందిలదొడ్డె నిర్మాణం చేపడితే దానిపై టీడీపీ ఆసత్య ఆరోపణలు చేస్తూ అధికారులకు ఫిర్యాదు చేయడం బాధాకరమని కరేడు సర్పంచ్ వెంకటేశ్వర్లు అన్నారు. కరేడులో బందెల దొడ్డెను పాత దాని స్థానంలో ప్రభుత్వమే నిర్మాణం చేపడుతుందని, ఎవ్వరూ ఆక్రమించలేదని తెలిపారు. టీడీపీ నేతలు రాజకీయ లబ్ధి కోసమే ఇలా చేస్తున్నారని విమర్శించారు. ఉలవపాడు సహకార సంఘ అధ్యక్షుడు జయరామిరెడ్డి, ఎంపీటీసీ రమణయ్య, వైఎస్సార్ సీపీ గ్రామ అధ్యక్షుడు సీతారామిరెడ్డి, వార్డు సభ్యులు ఉన్నారు.

వడదెబ్బ పట్ల అప్రమత్తంగా ఉండాలి

వలేటివారిపాలెం: ఎండలు తీవ్రంగా ఉండటల వల్ల వడదెబ్బ తగిలే ప్రమాదం ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వ వైద్యశాల వైద్యాధికారి మణీదీపిక సూచించారు. ఏఎన్‌ఎంలు, ఆశావర్కర్లు గ్రామాల్లో తిరిగి వృద్ధులు, గర్భిణులు, పిల్లలకు వైద్యం అందించాలని సూచించారు. ఇప్పటికే 104 వాహనం ద్వారా ప్రతి గ్రామానికి వెళ్లి వైద్యం అందిస్తున్నామని తెలిపారు. వలేటివారిపాలెం వైద్యశాలలో 24 గంటలు వైద్యం అందిస్తున్నామని, మండల ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. ఆస్పత్రిలో కాన్పులు కూడా ఉచితంగా చేస్తున్నామని , కాన్పు అయిన వెంటనే ఉచితంగా మందులు ఇచ్చి ఇంటి వద్ద అంబులెన్స్ ద్వారా దింపుతున్నామని చెప్పారు.

వీరరాఘవస్వామికి ప్రత్యేక పూజలు

చీరాల అర్బన్: పట్టణంలోని గడియార స్తంభం సెంటర్‌లో వేంచేసియున్న వేదవల్లి, కనకవల్లి సమేత వీరరాఘవస్వామి దేవస్థానంలో ఆదివారం అమావాస్యను పురస్కరించుకుని ప్రత్యేక పూజలు, విశేష అభిషేకాలు నిర్వహించారు. స్వామివారిని విశేష సుగంధ ద్రవ్యాలతో పూజలు నిర్వహించారు. అమావాస్య స్వామివారికి ఎంతో విశిష్టమైన రోజని, కొన్ని సంవత్సరాల ఒకసారి ఇలాంటి అరుదైన రోజు వస్తుందని అర్చకులు దిట్టకవి వాసుదేవాచార్యులు అన్నారు. తమిళనాడులో వీరరాఘవ స్వామి దేవాలయం ఉందని, మన రాష్ట్రంలో చీరాలలో ఈ దేవాలయం ఉందన్నారు.

పనులు వేగవంతం చేయాలి


పైప్‌లైన్ పనులు పరిశీలిస్తున్న చైర్మన్ గఫార్

కనిగిరి రూరల్: ఇంటింటికీ కుళాయి వాటర్ పైప్‌లైన్ పనులను వేగవంతం చేయాలని మున్సిపల్ చైర్మన్ ఎస్కే అబ్దుల్ గఫార్ అన్నారు. పట్టణంలోని 11వ వార్డు దేవాంగనగర్‌లో జరుగుతున్న ఇంటింటికీ కుళాయి పైప్‌లైన్ పనులను ఆదివారం చైర్మన్ గఫార్ పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్మన్ గఫార్ మాట్లాడుతూ పైప్‌లైన్ నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలన్నారు. న్యాయవాది సుమైర్, స్థానిక నాయకులు మహబూబ్ బాషా, వలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

చెవిటి, మూగ, విద్యార్థులకు దరఖాస్తుల ఆహ్వానం

మార్కాపురం: చీమకుర్తి పట్టణంలోని ఎస్‌కేఆర్ చెవిటి, మూగ ప్రత్యేక పాఠశాలలో 2023–24లో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్.ఆంజనేయరెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. 6–18 సంవత్సరాలు లోపు వయస్సు కలిగిన చెవిటి, మూగ విద్యార్థులు, పుట్టుక నుంచి వినికిడి, మాటలు సరిగారానివారు 1–10వ తరగతి వరకు ప్రత్యేక విద్యను అందించనున్నట్లు తెలిపారు. వివరాలకు 9505060361, 9440336730 సంప్రదించాలన్నారు.

మన్నేటికోటలో నీటి సమస్యకు చెక్

- రూ.5 లక్షల నిధులు విడుదల

ఉలవపాడు: జగనన్నకు చెబుదాం, టోల్‌ఫ్రీ ద్వారా జగనన్నకు సమస్య విన్నవించారు. వెంటనే సమస్య పరిష్కారానికి అధికారులు శ్రీకారం చుట్టారు. ఈ సంఘటన మండల పరిధిలోని మన్నేటికోటలో జరిగింది. దక్షిణ మన్నేటికోట గ్రామానికి చెందిన చిమ్మిరి బాలకృష్ణ మన్నేటికోట గ్రామానికి ప్రస్తుతం శంకరనగర్ కాలనీ వద్ద ఉన్న బోరు నుంచి నీరు వదులుతున్నారు. ఈ నీరు సురక్షితం కాదని, ఈ నెల 9న ఫిర్యాదు చేశారు. ఈ నీటికి సంబంధించిన రిపోర్టును సైతం అధికారులకు అందచేశారు. దీనిపై అధికారులు స్పందించారు. ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు మండల అధికారి రసూల్, ఎంపీడీఓ చెంచమ్మతో కలసి శుక్రవారం వివరాలు సేకరించారు. నీటి సమస్య పరిష్కారానికి ఏం చేయాలో తెలియచేయాలని ఫిర్యాదుదారుడిని, స్థానిక అధికారులను కోరారు. ఉత్తర మన్నేటికోటలోని గ్రామ పంచాయతీ బోరు నుంచి నీటి సరఫరా చేస్తే ఇబ్బంది ఉండదని తెలియచేశారు. దీంతో నెల్లూరు జిల్లా అధికారులు పైపులైన్ వేయాలని నిర్ణయించారు. వెంటనే ఈ నిర్మాణానికి రూ.5 లక్షల నిధులు కేటాయించారు. జల జీవన్ మిషన్ నిధుల నుంచి వీటిని కేటాయించి ఈ నెల మూడవ వారం లోగా టెండర్లు పూర్తి చేయాలని ఆదేశించారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమం ద్వారా సమస్య పరిష్కారం కావడంపై ఫిర్యాదుదారుడు హర్షం వ్యక్తం చేశారు. గతంలో ఇదే సమస్య పలుమార్లు గ్రామ పంచాయతీ దృష్టికి తీసుకుని వెళ్లినా పరిష్కరించలేదన్నారు. జగనన్నకు చెబుదాం స్పందన ద్వారా తెలియచేసిన తరువాత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించినట్లు బాలకృష్ణ తెలిపారు.

శాంతి భద్రతల పరిరక్షణకు కృషి

- దొంగతనాలు నివారించేందుకు సీసీ టీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి
- పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణకు ప్రతి ఒక్కరూ సహకరించాలి
- డీఎస్పీ రామచంద్ర


మాట్లాడుతున్న డీఎస్పీ రామచంద్ర

కందుకూరు: ప్రజలకు అన్ని విధాల భద్రతను కలిపించడంతో పాటు, దొంగతనాలు నివారించేందుకు ప్రథమ ప్రాధాన్యం ఇస్తామని డీఎస్పీ రామచంద్ర అన్నారు. సీపీ టీవీ కెమెరాల ఏర్పాటు, ట్రాఫిక్ నియంత్రణపై ఆదివారం పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. అలాగే అడ్డదిడ్డంగా వాహనాలు నిలపరాదని, వ్యాపార సంస్థల ముందుకు పార్కింగ్ కోసం స్థలం కేటాయించుకోవాలని సూచించారు. అలాగే ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్ నియంత్రణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని, ప్రజలు, వ్యాపారస్తులు కూడా సహకరించాలన్నారు. అలాగే ప్రధానంగా దొంగతనాలు నివారించేందుకు, అనుమానిత వ్యక్తుల కదలికలను గుర్తించేందుకు సీసీటీవీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. ప్రతి వ్యాపారస్తుడు కచ్చితంగా తన దుకాణంలో సీసీటీవీ కెమెరాలు అమర్చుకోవాలని కోరారు. దీని వల్ల ఏదైనా నేరం జరిగితే వెంటనే గుర్తించేందుకు అవకాశం ఉంటుందన్నారు. ప్రస్తుతం నేర నియంత్రణలో సాంకేతికత ప్రధాన పాత్ర పోషిస్తుందని, కావున పోలీసులకు అన్ని విధాలా సహకరించాలన్నారు. కందుకూరు, గుడ్లూరు సీఐలు వెంకట్రావ్, సుబ్బారావు, పట్టణ, రూరల్ ఎస్సైలు హనీఫ్, శివనాంచారయ్య, టీపీఓ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ముస్లిం మైనార్టీల సంక్షేమం జగన్‌తోనే


సమావేశంలో పాల్గొన్న వైఎస్సార్ సీపీ మైనార్టీ నాయకులు

కందుకూరు: ముస్లింల సంక్షేమం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమని, ముస్లింలను అన్ని విధాలా ఆదుకున్న ఘనత ఆయనకే దక్కుతుందని వైఎస్సార్ సీపీకి చెందిన పలువురు ముస్లిం మైనార్టీ నాయకులు అన్నారు. స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో ఆదివారం హర్ దిల్ మే వైఎస్సార్ హమ్ సబ్ జగన్‌కు సాథ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ముస్లింలకు 4శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డిదని, ఆయన వారసత్వాన్ని కొనసాగిస్తూ ప్రస్తుత వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ముస్లింలను అన్ని విధాలా ఆదుకుంటుందని వివరించారు. ముస్లింల కోసం పలు సంక్షేమ పథకాలను అమలు చేయడంతో వైఎస్సార్ షాదీతోఫా ఇచ్చి పేద ముస్లిం యువతుల వివాహానికి తోడ్పాడునందిస్తున్నారని చెప్పారు. అలాగే యువత అభివృద్ధికి పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని వివరించారు. వచ్చే ఎన్నికల్లోను ముస్లింలు ఏకపక్షంగా జగన్‌కు మద్దతు ఉంటారని విశ్వాసం వ్యక్తం చేశారు. వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు షేక్ రఫీ, వక్ఫ్‌బోర్డు కమిటీ సభ్యుడు సంధాని, మస్తావలి, సుల్తాన్, రహీం తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన అచ్చమాంబ పేరంటాలు బ్రహ్మోత్సవాలు


ఆలయంలో విశిష్ట పూజల్లో పాల్గొన్న భక్తులు

పామూరు: మండలంలోని బొట్లగూడూరు గ్రామ పంచాయతీ పరిధి కమ్మవారిపాలెం, రఘునాథపురం గ్రామ సమీపంలోగల అచ్చమాంబ పేరంటాళ్ల ఆలయంలో గత 5 రోజులుగా జరుగుతున్న అచ్చమాంబ పేరంటాలు బ్రహ్మోత్సవాలు ఆదివారంతో ముగిశాయి. తిరునాళ్ల సందర్భంగా వేలాదిమంది భక్తులు అమ్మవారిని దర్శించుకోగా ఆలయ అర్చకులు కొల్లూరి వెంకట రవికిరణ్ శర్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. తిరునాళ్లను పురస్కరించుకుని గత 5 రోజులపాటు అచ్చమాంబ పేరంటాళ్ల ఉత్సవమూర్తికి కమ్మవారిపాలెం, కొత్తపల్లి గ్రామాల్లో మేళతాళాలు, కనకపుతప్పెట్లు, బాణాసంచాకాల్పుతూ గ్రామోత్సవం కన్నులపండువగా సాగింది. దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. జెడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్య, సర్పంచ్ చప్పిడి వరలక్ష్మి, దేవస్థాన కమిటీ, భక్తులు పాల్గొనగా సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

250 మందికి వైద్య పరీక్షలు


రోగులకు మందులు పంపిణీ చేస్తున్న ఉడుముల శ్రీనివాసరెడ్డి, ఎంపీపీ వాకా వెంకటరెడ్డి

మర్రిపూడి: గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న పేద ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించడమే లక్ష్యమని మార్కాపురం మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం ఉడుముల హాస్పిటల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని మర్రిపూడి ఎంపీపీ వాకా వెంకటరెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు. 250 మందికి వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కొనకనమిట్ల ఎంపీపీ మురళి, కామసాని వెంకటేశ్వరరెడ్డి, ఇను కొల్లు మాదిరెడ్డి, వాకా బాలకృష్ణారెడ్డి, వాకా సుబ్బారెడ్డి పాల్గొన్నారు.